# భం గురువాణి

08 అక్టోబర్, 2026

సంచిక-269




## స్త్రీ మహా శక్తి స్వరూపిణి

స్త్రీ అంటే ఒక మహా శక్తి, ఆమెను కాయ, వాచా, మనసా గౌరవించాలి. ఈ ప్రపంచమంతా నడిచేది స్త్రీ శక్తి వల్లనే . ప్రతి పురుషుని వెనుక ఒక స్త్రీ అనేది ప్రత్యక్షంగానో పరోక్షంగానో పనిచేస్తూ ఉంటుంది. అయితే నేటి మానవుడు స్త్రీల విషయంలో కామానికే పరిమితం అయిపోయినాడు. నిజంగా మన ఆస్తి ఏమి అంటే "A good wife and health are man's best wealth". మంచి నడవడిక కలిగిన భార్య మరియు ఆరోగ్యం, ఈ రెండు మనిషి యొక్క వెల కట్టలేని సంపద అని అంటారు పెద్దలు. చూడండి ఈ కాలం లో పిల్లలు చూడండి, చాలా నికృష్టమైన రీతిలో పుడుతున్నారు, చాలా బలహీనంగా పుడుతున్నారు. ఆరేళ్ళ బాలికలకు డయాబెటిస్(diabetes) రోగం వస్తున్నది, పదేళ్ల పిల్లలకు బ్లడ్ ప్రెషర్(B.P) వస్తున్నది.

దీనికి కారణం హద్దులు లేకుండా కామాన్ని వినియోగించడమే, అలాగే ఒత్తిడికి లోనవడం మరియు ఆహారాన్ని పరిమితంగా తీసుకోకపోవడం కూడా కారణాలే. ఈ రోజుల్లో పాతిక సంవత్సరాలున్న ఒక యువతి 60 సంవత్సరాల ముసలిదానిగా కనబడుతున్నది, 30 సంవత్సరాల ఒక యువకుడు 70 సంవత్సరాల వృద్ధుడిగా కనబడుతున్నాడు. దీనికి కారణాలివే వెనుకటి కాలంలో కామాన్ని పవిత్రంగా వాడే వాళ్ళు. కొన్ని నియమించిన సమయాలలో మాత్రమే ఉపయోగించే వాళ్ళు. అది ఈ రోజు లేదు కాబట్టి ఆడవాళ్లు, మగవాళ్ళు పాడైపోతున్నారు, అనారోగ్యాలకు గురి అవుతున్నారు. "A deaf husband and a blind wife are always a happy couple". చెవిటి భర్త అంధత్వం కలిగిన భార్య ఎల్లప్పుడూ ఆనందంగా ఉండే దంపతులు అని అంటారు మహాత్ములు.

కనుక శిష్య భక్తాదులారా మీరంతా కూడా పర స్త్రీలను గౌరవిస్తూ, మీ భార్యను ప్రేమిస్తూ కామాన్ని హద్దులలో ఉంచుకొని ఆధ్యాత్మికంగా ముందుకు రాణించగలరని ఆశిస్తూ ఆశీర్వదిస్తున్నాను.